జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం | 7 | జులై | 2025 ◆ పేజీలు : 5

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం, చింతపెంటి గూడెంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతా 2 లో...

- పారదర్శకంగా రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు
- మధిర ట్యాంక్ బండ్ సరస్సు వద్దచేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన
- మధిర మండలంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్



## పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా...
# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, ప్రతి పేదవాడి సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర మండల కేంద్రంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం పి.వి.ఆర్. ఫంక్షన్ హాల్ లో మధిర, ఎర్రుపాలెం,బోనకల్ మండలాలకు చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల సాకారం

మిగతా 2 లో...





## ఇందిర డెయిరీ యూనిట్ ఏర్పాటుకు
# పక్కా కార్యాచరణ అమలు

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

- లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి రెండు గేదెలు కొనుగోలుకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలి
- ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేయాలి
- ఇందిరా డెయిరీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్ష చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2 లో...

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను,
# ఇళ్ల స్థలాల పట్టాలను అందజేత

- తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి



2 లో...

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)

కామెంట్స్ గత పది సంవత్సరాలు పాలించిన నాయకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులు చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేశాం,రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలు అమలు చేస్తాం.రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,రైతులకు సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డుకు సన్నబియ్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం కొద్దిరోజుల క్రితమే అర్హులైన రైతులందరీ ఖాతాల్లో ఎకరానికి రూ. 12వేల చొప్పున తొమ్మిది వేల కోట్ల రూపాయలు వేయడం జరిగింది.పేదవారి ప్రభుత్వంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తాంఅన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఇళ్ల స్థలాల పట్టాలను అందజేత





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక కొత్తగూడెం క్లబ్ లో లక్ష్మీదేవిపల్లి,సుజాత నగర్,పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎస్ ఆర్ టి ,మాయాబజార్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను అందించిన తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూతొలిఏకాదశి రోజున ఆడ బిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం శుభపరిణామం ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదు అని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడొద్దు.రాబోయే విడతల్లో మిగిలిన వారందరికీ ఇస్తాం గత ప్రభుత్వం మాదిరిగా ఊహాజనికమైన మాటలు ఈ ప్రభుత్వం చెప్పదు.ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తి చేసుకుంది.మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇస్తున్నాం.ఇందులో రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం వడివడిగా జరుగుతుంది.భవిష్యత్తులో గుడి లేని గ్రామం ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదు.ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయిఎవరికి ఒక రూపాయి ఏ రూపంలోనూ ఆడబిడ్డలు ఇవ్వాల్సిన అవసరం లేదు.మొత్తం రూ. ఐదు లక్షలు వారి వారి ఖాతాల్లోని జమ చేయడం జరుగుతుంది.మహిళలకు ఉచిత బస్సు, రూ.500 కే వంట గ్యాస్, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం,రేషన్ కార్డుల పంపిణీ, రూ. 10లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు, అన్న మాట విధంగా రైతును రాజును చేయాలనే లక్ష్యంతో పది నెలల్లో రూ. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం నాలుగు రోజుల క్రితం రైతు భరోసా పేరుతో టింగ్ టింగ్ అంటూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అర్హులైన ప్రతీ రైతు సోదరుడి ఖాతాలో వేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రజల,రైతుల సౌకర్యాలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది.ఆనాటి ప్రభుత్వం సౌలభ్యం,ప్రయోజనాల కోసం పథకాలు ప్రవేశ పెట్టుకుంది.ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తుంది అన్నారు.

# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి...)

కావాలంటే ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని నమ్మి మనకు అవకాశం అందించారని, ప్రజల నమ్మకాన్ని నిల బెట్టుకుంటూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఒక్కో పేదవాడి ఇంటి కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని అన్నారు.ప్రభుత్వం తొలి విడతలో 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ చేసి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని,పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. గతంలో చేసిన పాదయాత్రలో ప్రజల బాధను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం నెరవేరుస్తుందని అన్నారు.93 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకేగ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,వృద్ధులు, దివ్యాంగులకు ఫించన్,గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, నిరుపేదల పిల్లలు నాణ్యమైన విద్య చదువుకునేందుకు యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం,గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని,రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి



యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిమితితో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని, రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత తొమ్మిది రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వడ్డి లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మధిర ప్రాంత ప్రజలకు గౌరవాన్ని తీసుకుని వచ్చే విధంగా పనిచేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు.సొంతింటి నిర్మాణం చేసుకోవడం చాలా పవిత్రమైన కార్యక్రమమని,ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల సహాయాన్ని సద్వినియోగం చేస్తూ మంచి ఇండ్లు నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకు ఉపయోగపడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తే గృహ ప్రవేశానికి కూడా తాను హాజరవుతానని డిప్యూటీ సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన 1544 మంది నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆదివారం డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వం నుంచి దశల వారీగా 5 లక్షల రూపాయలు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా సమీప రీచ్ ల వద్ద నుండి అందిస్తున్నామని తెలిపారు.నిరుపేదలైన అర్హులకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రస్తుతం ఎవరికైనా రాని పక్షంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రోజులలో మంజూరు అవుతాయని అన్నారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు ఇండ్లు,రేషన్ కార్డ్ వంటి సంక్షేమ పథకాలు అందాలని ఇందిరమ్మ ప్రభుత్వం తెచ్చుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ప్రాధాన్యత అందిస్తూ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని కూడా డిప్యూటీ సీఎం హయాంలో అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థుల కోసం పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, జాబ్ మేళా కార్యక్రమంలో స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పనకు శంకుస్థాపన అంతకుముందు మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులు మూడు కాటేజీ లు, బ్యాంకెట్ హాల్,రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే ఏరియా,పార్కింగ్ ఏరియా వంటి అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టూరిజం ఎస్.ఈ.సరిత, జిల్లా టూరిజం అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, హౌసింగ్ పి. డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర డెయిరీ యూనిట్ ఏర్పాటుకు

# పక్కా కార్యాచరణ అమలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణను వేగవంతం చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం మధిర క్యాంప్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ,పశుసంవర్ధక శాఖ, సంక్షేమ శాఖ అధికారులతో ఇందిరా డెయిరీ ఏర్పాటు పై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఇందిరా మహిళా డెయిరీకి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతి పనుల వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఇందిరా డెయిరీ పథకంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పశువుల యూనిట్ గ్రౌండింగ్ కు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, రెండు గెదెలతో పాటు నాలుగు పాడి పశువులకు సరిపడ షెడ్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇందిరా డెయిరీ సభ్యులకు అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు.రానున్న 20రోజుల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. 15రోజుల లోపు పూర్తి స్థాయిలో లబ్దిదారులను ఎంపిక ప్రక్రియను చేయాలని అన్నారు. పనులు వేగవంతం చేస్తూ గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను ఆదేశించారు.పాడి పశువుల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గెదేలు కొనుగొలు కమిటీ పాదర్శకంగా పని చేయాలని, ఏలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాలను ఆరా తీసారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. యువతకు ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు కార్యచరణ అమలు చేసుకోవాలని సూచించారు. పథకం పకడ్బందీగా చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు వేగవంతం చేస్తూ ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పురేందర్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, మధిర వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయచంద్ర, అధికారులు, పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాపు జగ్జీవన్ రావ్

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి భారతదేశ చరిత్రలో ఒక మనోహరమైన వ్యక్తి అని ఏప్రిల్ 5, 1908న బీహార్‌లోని చాంద్వాలో జన్మించిన ఆయన, ఒక యజమానిలా సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు.బాబూ జగ్జీవన్ రామ్ మీ సాధారణ రాజకీయ నాయకుడు కాదు ఆయన అణగారిన అణగారిన వర్గాల హక్కుల కోసం నిలబడిన సూపర్ హీరో. ఆయన పార్లమెంటు సభ్యుడు భారత ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా కూడా పనిచేశారు, కానీ ఆయన నిజమైన సూపర్ పవర్ సామాజిక న్యాయం సమానత్వం పట్ల ఆయన అచంచలమైన నిబద్ధత కలిగి ఉన్న నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర,కొట్టే ముక్కల నాగేశ్వరరావు, నగర ఓబీసీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐ యన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్,జిల్లా ఓబీసీ సెల్ నాయకులు బోయిన వేణు, జాకీర్ హుస్సేన్, రమణ, భూక్యా సురేష్‌నాయక్, వీరయ్య గౌడ్, కె నారాయణ,శ్రీనివాస్,రమణ,ఫరీద్ ఖాద్రి, యూసఫ్,బిక్కసాని స్వరూప, చల్లా ప్రతిభారెడ్డి,గుంటి భవాని,రమాదేవి, నీల వేణి, సుక న్యఅ న్నపూర్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జగజ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**సత్తుపల్లి జులై6(ప్రజా జ్యోతి):** భారత రాజకీయ వ్యవస్థలో అరుదైన ముద్ర వేసి, సంఘసంస్కర్త, రాజకీయవేత్త,మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలను పట్టణంలోని ఆయన విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికం గా ఒక దారిలో పెట్టిన ఉప ప్రధాని అని, ఇండియా, పాకిస్తాన్ యుద్ధ సమ యంలో భారత రక్షణ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరిస్తూ,యుద్ధం గెలు పొందే దిశగా ప్రయత్నించిన మహనీయుడని,ఆయన ఎన్నో త్యాగాలతో, ఎన్నో పదవులు చేసి భారత దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. భారతదేశంలో హరిత విప్లవం, వ్యవసాయ ఆధునీకరణ చేయూటలో ముఖ్య పాత్ర పోషించిన ఘనుడని అన్నారు. ఆ వ్యవసాయం మార్గమే భారతదేశం మొత్తం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నదని అన్నారు.అలాంటి మహనీయుడికి నివాళులర్పించడం అదృష్టమని,అలాంటి నాయకులు ఉండబట్టే భారతదేశం ఉన్నతమైన స్థాయిలో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,చల్లగుండ్ల నరసింహా రావు,కమల్ పాషా, గాదె చెన్నారావు, వంగరి రాకేష్,గఫర్,రఫీ చారి, ఆంగో తు రామారావు, షరీఫ్ మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, విజయసారధి రెడ్డి,చల్లగుండ్ల కృష్ణయ్య, తోట సుజలా రాణి, మందపాటి పరం జ్యోతి, ఉడతనేని అప్పా రావు, మధు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారికి మట్టా ఆశీర్వాదం



**సత్తుపల్లి జూలై6(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన మొండ్రు శ్రీదేవి తన మనవరాలు హదియా మొదటి జన్మదినోత్సవ వేడుకలను ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో పానెం వెంకటేశ్వరరావు కాలుకు శస్త్ర చికిత్స ఇటీవల నిర్వహించగా,ఆయనను పరామర్శించారు. ఆయన వెంట ఉడతనే అప్పారావు, నరుకుల్లా అప్పారావు, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్,నరుకుల్ల రవి, కాంగ్రెస్ కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను నిషేధిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం

- ఎస్సీ ఎస్టి హక్కుల పరిరక్షణ జిల్లా అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరావు



**సత్తుపల్లి జూలై6(ప్రజా జ్యోతి ):** ప్లాస్టిక్ సంచులు వినియోగాలు నిరోధిద్దాం, ప్లాస్టిక్ సంచుల వల్ల సమాజంలో రానున్న రోజుల్లో పర్యావరణానికి పెనుముప్పు కలిగిస్తుంది ప్లాస్టిక్ వల్ల భూమి నీరు పంట పొలాలు మనం పీల్చే గాలి కూడా కాలుష్యం అయిపోతున్నాయి అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన కాలుష్య రహిత పర్యావరణాన్ని నిర్మిద్దాం ఈ దేశంలో ప్రభుత్వంతోపాటు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు నేటి విద్యార్థులు ప్రతి ఒక్కరు సంపూర్ణ మద్దతు ఈ ప్లాస్టిక్ ను నిషేధించాలని మద్దతు తెలపాలని ఎస్సీ ఎస్టీ పరిరక్షణ అభివృద్ధి జిల్లా అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మన గ్రామంలో మన చుట్టూ ఉండే వ్యాపారస్తులకి క్లాత్ బ్యాగులను వాడాలని,తమ వంతుగా భావించి భవిష్యత్తులో పర్య వరాన్ని హితం కోసం ప్రభు త్వ చేపట్టిన అన్ని కార్యక్రమాలకు, ప్రజలు సహకరించాలని కాలుష్య రహిత పర్యావరణాన్ని నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్ బాబు, మోదుగు వెంకటేష్, వందనపు భాస్కర రావు, సుగ్గుల బాబురావు,రాము,కర్నాటి వెంకట్రావు, కాకర్ల మాణి క్యాల రావు పాల్గొన్నారు.

# పార్టీల రిజర్వేషన్ కాదు... బీసీల చట్టబద్ధత రిజర్వేషన్ కావాలి

- జస్టిస్ చంద్రకుమార్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పూలే అంబేద్కర్ అజ్ఞావేదిక ఆధ్వర్యంలో ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్ నందు లింగన్న బోయిన లక్ష్మణ్ అధ్యక్షతన బీసీ నాయకుల ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగినది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి హాజరై 42% రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లోకి వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఏమాత్రం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చే చిత్తశుద్ధి లేదని తెలుస్తుంది.తక్షణమే అసెంబ్లీలో జీవో పాస్ చేయాలని ఈ 42% రిజర్వేషన్ విద్యా ఉపాధిలో కూడా అమలు చేయాలని.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అగ్రకులాల్లో పేదల శాతాన్ని లెక్కించి అంతా మేరకే అమలు చేయాలని అన్నారు.బహుజన న్యాయకత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వెనకబడిన తరగతులు ఐక్యమై బహుజన రాజ్యం సాధించుకుంటేనే బహుజనల విముక్తి ఉందని అన్నారు. మరో వక్త మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జెసి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతంలోని ఒకే ఒక సామాజిక వర్గం అన్ని రంగాల్లోకి విస్తరించిందని అందువల్లనే కింది కులాలకు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చిందని కనుక బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని అన్నారు.అందుకొరకు బహుజన కులాలు ఐక్యం చేసేందుకు ఖమ్మం ప్రాంతంలో బహుజనులు పనిచేయాలని సూచించారు . ఈ కార్యక్రమం లో బీసీటీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను ,బహుజన పొలిటికల్ రాష్టనాయకులు పోడకంటి రాంబాబు , బీసీ నాయకులు పెరుగు వెంకటరమణ ,బీసీ జేఏసీ నాయకులు చిటజు రమేష్ , పిట్టల రమణ ,బాబురావు ,ఉపేందర్ ,వెంకయ్య తదిరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ వాస్తవ్యులు బాణాల.సతీష్,జ్యోతి కుమార్తెలు కార్తీక సాయి, రోషిణి చిన్మయి ల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం సత్యనారాయణపురం టీ సి వి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు పాల్గొని చిన్నారులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఖమ్మం నగర ఓ బి సి సెల్ చైర్మన్ బాణాల.లక్ష్మణ్,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,ప్రభాకర్,రవి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గెలాక్సీ కేఫ్ ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ తోట రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సారథి నగర్ ప్రాంతంలోని ఎం బి గార్డెన్ పరిసర ప్రాంతంలో స్వయం ఉపాధి లో బాగంగా అంబటి నాగరాజు నూతనంగా ఏర్పాటు చేసిన గెలాక్సీ కేఫ్ 48వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోటరామారావు ప్రారంభించి శుభాకాంక్షలు తెలియ జేశారు.ప్రారంభోత్సవ అనంతరం మాట్లాడు తూ ఖమ్మం పట్టణంలో నూతనంగా యువతను ఆకర్షిస్తూ స్వయం ఉపాధిగా ఇటు వంటి అనేక కేఫ్ లు ప్రారంభించడం జరుగుతుందని.సాయంత్రం విరామ సమయంలో కొంత రిలాక్స్ దిశగా టి, కాఫీ, గ్రీన్ టీ లతో సేదతీరుతూ మిత్రులతో సం భాషణ వేదికలుగా ఈ కేఫ్ లు ఉండడం శుభప్రదమని తెలియజేశారు.శుభాకాం క్షలు తెలియజేసిన డివిజన్ మాజీ కార్పొరేటర్, సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణ,మైనారిటీ నాయకులు బాబా డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, వేల్పుల శ్రీను, బండ వెంకటేష్, చింటూ నిరంజన్,ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

**ముదిగొండ మండలంలో పర్యటించి రోడ్డు అభివృద్ధి లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం.**

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- నిరుపేదలకు 22 వేల 500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- మహిళలకు 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ
- 8 వేల కోట్ల రూపాయలతో యువ వికాసం పథకం అమలు







**ముదిగొండ, జూలై 06, ప్రజా జ్యోతి :**నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ముదిగొండ మండలంలో పర్యటించారు. పెద మండవ గ్రామంలో 11 కోట్లతో చేపట్టిన పెదమండవ నుండి వల్లభి ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాణాపురం గ్రామంలో 10లక్షలతో నిర్మించనున్న లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం వనంవారి కిష్టాపురం లోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్ లో 541 మంది ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు పాలన చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు అందించడంలో వైఫల్యం చెందారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం నుంచి ఆదిలాబాద్ కు పాదయాత్ర నిర్వహించిన సమయంలో పేదలకు ఇచ్చిన మాట నేడు నెరవేరుస్తున్నామని అన్నారు. నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. గౌరవప్రదంగా గడిపేందుకు సొంతింటి అవసరం చాలా ఉందని అన్నారు.తొలి ఏకాదశి వంటి పండుగ రోజు నాడు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి రూపాయి ఆదా చేస్తూ పేదలకు ఇచ్చి న మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా మని అన్నారు. రేషన్ కార్డుదారు కుటుంబాలకు సన్న బి య్యం సరఫరా చేస్తున్నామని అనారోగ్యంతో బాధపడే పేదల కోసం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు చేశా మని అన్నారు.10 సంవత్సరాల పాటు గత ప్రభుత్వం వడ్డి లేని రుణాలు అందించలేదని ప్రజా ప్రభుత్వం సంవత్సరానికి 20 వేల కోట్ల వరకు వడ్డి లేని రుణాలు అందిస్తున్నామని 5 సంవత్సరాల పాటు మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు పంపిణీ చేయనున్నట్లు అన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణం చేసినా ఉచితంగా వెళ్ళే విధంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. పిల్లలకు ఆంగ్ల బోధన విధానంలో విద్య అందించేందుకు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ గృహాలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలతో రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత 9 రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని ఇప్పటివరకు మొత్తం 17 వేల 500 కోట్ల రూపాయలు అందించామని అన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గిరిజనులకు ఇందిరా గిరి జల వికాసం పథకం క్రింద పోడు భూముల అభివృద్ధి సోలార్ విద్యుత్ పానెల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. రెప్ప పాటు కూడా కరెంటు పోకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఇప్పటి వరకు 17వేల 500కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 6 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కారణంగా పేదలకు మిగులుతున్న డబ్బులు జాగ్రత్తగా జమ చేసు కుంటే పేదరికం తగ్గిపోతుందని అన్నారు. పేదలు సొంత ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునీ గృహ ప్రవేశానికి పిలిస్తే తప్పనిసరిగా వస్తామని అన్నారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకు ఉపయోగపడాలని ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ స్టీల్ ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరుగ కుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి ఆర్ అండ్ బి ఎస్.ఈ. యా కోబు హౌసింగ్ పి.డి. శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజ యలక్ష్మి సంబంధిత అధికారులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో మట్టా దయానంద్ పర్యటన



**పెనుబల్లి, జులై 06, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం లో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పర్యటించారు. పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామం లో గుండిమెడ విశ్వనాదం కుమారుడు భువన మహేశ్వరీ అన్నప్రాసన వేడుక, బయ్యాన్న గూడెం గ్రామంలో చింత వెంకటేశ్వరరావు కుమార్తె ఉదయ మహాలక్ష్మి పుష్పలంకరణ వేడుక కార్యక్రమాల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం విఎం బంజార్ గ్రామానికి చెందిన మండలం మహిళా కాంగ్రెస్ నాయకురాలు బుక్కా కృష్ణవేణి నివాసంలో ఇటీవల బంగారు ఆభరణాలు, నగదు చోరీ కాగా విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుక్కా కృష్ణవేణిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు బొర్రా కోటేశ్వరరావు, దొంతు మాధవరావు, కరీముల్లా, బయ్యాన్నగూడెం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, ఎరుగట్ల, రామచంద్రపురం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళ యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోక్యతండాలో వీరన్న స్వామి దేవాలయం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





**పాలేరు జులై 6 ప్రజా జ్యోతి :**కూసుమంచి మండలం లోక్యతండ గ్రామంలో వెలిసియున్న వీరన్న స్వామి దేవాలయంలో ఆదివారం ఏకాదశి పర్వదినం సందర్భంగా వార్షికోత్సవం వేడుకలను బంజారులు ఘనంగా జరుపుకున్నారు. తండాకు చెందిన గిరిజనులు బోనాలతో లోక్యతండా నుంచి ర్యాలీగా ఆలయం వద్దకు చేరుకొని వీరన్న స్వామికి బోనాలు చెల్లించుకున్నారు. ఆటపాటలతో, బంజారా నృత్యాలతో సందడి చేశారు. దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తేజావత్ శ్రీను, మాజీ జడ్పీటీసీ వడ్తియా రాంచంద్రు నాయక్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్తియా సెట్రామ్ నాయక్ దంపతులు పాల్గొనగా, అర్చకులు చిలకమ్మరి స్వామినాథ్ ప్రత్యేక అభిషేకాలు చేసి, పూజలు చేశారు. ఈ సందర్భంగా బాధ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది బాగా వర్షాలు కురవాలని, పాడి పంటలు బాగా పండాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ వీరన్న స్వామికి పూజలు చేస్తున్నామని తెలిపారు.

## వెంకటస్వామిని కలిసిన కాంగ్రెస్ జిల్లా నేత అడపా అనిల్ చౌదరి..



**తల్లాడ, జులై 6 (ప్రజా జ్యోతి ):** ఎన్ ఎస్ యుఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎడ్లవల్లి వెంకటస్వామిని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, అడపా అనిల్ చౌదరి కలిశారు. ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు చర్చించారు. ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతం, యువజన కాంగ్రెస్ పటిష్ట చేయాలని చర్చించినట్లు తెలిపారు. త్వరలోనే జిల్లాలో పర్యటించి పార్టీ నిర్మాణానికి కమిటీలు సంబంధించిన సూచనలు చేస్తానని తెలిపారు.

# ఆర్టీసీలో జూలై 9న జాతీయ సమ్మెను జయప్రదం చేద్దాం

- కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాల్సిందే
- భారత కార్మికవర్గ ఐక్య పోరాటాల స్రవంతిలో భాగస్వామ్యులం అవుదాం
- ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జేఏసీ నేతలు బత్తినేని హనుమంతరావు,పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ ల పిలుపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక భారత కార్మిక వర్గ ఐక్య పోరాటాల స్రవంతిలో ఆర్టీసీ కార్మికులం అందరం భాగస్వామ్యులం అవుతామని,జూలై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఆర్టీసీలో జయప్రదం చేద్దామని,కార్మిక హక్కులను,ఆర్టీసీలను పరిరక్షించుకుందామని ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) నాయకులు బత్తినేని హనుమంతరావు,పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ లు పిలుపునిచ్చారు.ఆదివారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యాలయంలో గుండు మాధవ రావు,బూదాటి శ్రీనివాసరెడ్డి ల అధ్యక్షతన ఏర్పాటైన ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐఎన్టియుసి అనుబంధం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి పిల్లి రమేష్,ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ లు మాట్లాడారు.భారతదేశంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు, సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం చట్టాల మార్పు పేరుతో నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి భారత కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కట్టుబానిసలుగా చేసే విధానాలను రూపొందిస్తోందని ఆరోపించారు.దేశంలో ఆర్టీసీలను రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు.తెలంగాణ ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టి సంస్థను క్రమంగా ప్రైవేటు ఆపరేటర్లకు అప్ప చెప్పాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్టీసీలో కార్మికులపై పెంచిన పని భారాలను తగ్గించాలని,కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని,ప్రజా రవాణారంగం ఆర్టీసీ ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మిక వర్గం మొత్తం జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్,ఎంప్లాయిస్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ల నాయకులు పగిళ్లపల్లి నరసింహా రావు, బేతంపూడి బుచ్చిబాబు,దేశబోయిన జగన్నాథం,గుగ్గిళ్ళరోశయ్య, బుగ్గవీట్టి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉదారవాద రాజకీయాల అభివృద్ధి

- శాస్త్రీయతను, లౌకిక తత్వాన్ని సోషలిస్టు భావాలను నష్టపరిచే వే.
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు.
- మార్క్సిస్టు పని విధానమే మానవాళికి పీడనానికి విముక్తి.
- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్.




**పాలేరు జూలై 06 ప్రజా జ్యోతి:** ప్రపంచ వ్యాప్తం ఉధరవాద రాజకీయాలు అభివృద్ధి చెందితే శాస్త్రీయతను, లౌకిక తత్వాన్ని సోషలిస్టు భావాలను నష్టపరిచే వే అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో (పద్మా రెడ్డి భవన్) లో రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. భాగంగా మొదటి రోజు నున్న నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మితవాద ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని ఇవి మానవాళికి నష్టం జరిగే విధంగా ఉన్నాయని ప్రస్తుత మానవాళికి ప్రస్తుతం మానవాళికి ఏది అవసరము అది కాకుండా గత చరిత్ర ఆధారంగా అధికారాలు నిర్వహించాలని చూస్తున్నాయని దానికి ఉదాహరణగా బిజెపి భారతదేశంలో పాత పద్ధతులు పాత సాంప్రదాయాన్ని ముందుకు తీసుకురాటానికి ప్రయత్నం చేస్తున్న ఆవేళలో భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి లౌకిక తత్వాన్ని సోషలిజం పదాన్ని తొలగించాలని పట్టు పట్టడం అందుకు ఉదాహరణ అని, ఇటువంటి ఉదారవాద రాజకీయ పార్టీలకు ఆలోచనలకు వ్యతిరేకంగా సిపిఎం కార్యకర్తలుగా, మార్క్సిస్ట్ అభిమానులుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమెరికా లాంటి దేశాలు ఈ



సాంప్రదాయ ప్రభుత్వాలు కావాలని కోరుకుంటున్నయి. ఇజ్రాయిల్ కానీ, భారత కానీ, ఉక్రెయిన్ కానీ, సపోర్ట్ చేయడం వెనక తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఆ దేశాలలో సాంప్రదాయం పేరుతోటి మతాన్ని రెచ్చగొట్టే విధంగా యుద్ధానికి సహకరిస్తుందని తనకి నష్టం వచ్చేసరికి పలుకుతుందని ఈ లోపు ఆయుధాలను అమ్ముకుంటూ సమూ చేసుకుంటున్నాను తన దేశంలో ఆర్థికంగా నష్టం జరుగుతున్నప్పుడు తన దేశంలో కూడా అమెరికా తర్వాతనే వేరే దేశం అని చెప్పే అమెరికా వివిధ దేశాలలో తన వ్యాపారం కొనసాగించడం కోసం తన దేశం ఎగుమతి చేస్తున్న వస్తువులపై తక్కువ పనులు చెల్లించే వరకు ఒత్తిడి చేస్తుందని అమెరికా దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై తక్కువ పనులు విధిస్తుందని దేశాల దీనికి భారతదేశం పూర్తిగా సహకరిస్తుందని, దీనిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

### మార్క్సిస్టు పని విధానమే మానవాళికి పీడనానికి విముక్తి.

సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,. ఈ దేశంలో మార్క్సిస్ట్ పార్టీ పని విధానం అమలు మూలంగానే ఈ దేశాలు పీడిత తాడిత ప్రజలకు విముక్తి చెందుతారని మార్క్సిస్టు వెలుగులోనే ఈ దేశంలో ఉన్న పెట్టుబడిదారులు మతోన్మాదులు ఎదుర్కోవటానికి సాధ్యమవుతుందని ని కాబట్టి కార్యకర్తలు అందరూ మార్చిస పార్టీ ఆలోచన విధానాన్ని పని విధానాన్ని అత్యంత ఉక్కు క్రమశిక్షణతో అమలు చేయాలని చెప్పేసి దాన్ని గ్రామస్థాయి నుంచి మొదలు పెట్టాలని అలా గ్రామస్థాయి నుంచి వచ్చింది బలమైనటువంటి రాజకీయ శక్తిగా ఎదుగుతుందని అలా కార్యకర్తలందరూ గట్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాజకియ శిక్షణ తరగతులను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, ఎడవల్లి రమణారెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు గన్య నాయక్, తాళ్లూరు వెంకటేశ్వరరావు, కర్ణ బాబు, గంగాధర్, రాధాకృష్ణ, చిట్టూరి వెంకటేశ్వర్లు, ఉపేందర్,హాళవత్ నరసింహ, ఎస్ కే బాబు, పడిశాల.శేషయ్య , గోపి వెంకన్న, జవ్వాజి శ్రీను, గొపి. జానకి రాములు, మండల పార్టీ కార్యదర్శులు, ఐద్వా సభ్యులు,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల కోసం పోరు సాగించిన పార్టీగా సీపీఐకి గొప్ప చరిత్ర..

- జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు..





**తల్లాడ, జులై 6 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల మహాసభ పోటు ప్రసాద్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. సీనియర్ నాయకులు నల్లమోతు నరసింహారావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి అశేషమైన చరిత్ర ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పహర్నిశలు పోరు సాగించిన చరిత్ర దేశ నలుమూలలలో ఏ రాష్ట్రం పోయిన భారత కమ్యూనిస్టు పార్టీ పోరాట ప్రతిభ ఉంటుందని భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి కావస్తున్న సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ విజయాలను నిమారి వేస్తూ భవిషత్ కి బాటలు వెయ్యాలని అయన అన్నారు . భవిషత్ లో కమ్యూనిస్టు పార్టీ ఈ మతోన్మాద శక్తులను యండగట్టి ప్రజలను చైతన్యం చెసే విదంగా ఉండాలని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అయన అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, దండు ఆదినారాయణ, జాగర్లమూడి రంజిత్ కుమార్, రావి శివరామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్ కుమార్, ఏఐటియుసి జిల్లా సహాయక కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్







**కల్లూరు జూలై 06(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని లింగాల కోర్లగూడెం గ్రామాల్లో డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం పర్యటించి సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి మంగపతి ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ జరగ్గ వారిని కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే గ్రామంలో దేవరపల్లి శ్రీను తల్లి భారతి, దేవరపల్లి పరమేశ్వర్,పెద్దలు ఎంపూరి మంజూరయ్య,బీరవెల్లి ప్రభాకర్ కి ఇటీవల కిడ్నీ శస్త్ర చికిత్స జరగ్గ వారందరినీ కలుసుకొని పరామర్శించి డాక్టర్ సలహా మేరకు మందులు సక్రమంగా వాడాలని తెలిపారు.అదేవిధంగా కొర్లగూడెం గ్రామం లో పెద్దలు బేరెల్లి లక్ష్మా రెడ్డి అనారోగ్యం కారణం గా వారిని పరామర్శించి ఆరోగ్య సలహాలు అందించారు.ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సిడిసి చైర్మన్ కస్తాల నరేంద్ర, కల్లూరు పట్టణం,లింగాల కొర్లగూడెం నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు